ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 21.06.2024 సమయం : 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. బంగ్లాదేశ్ ప్రధానమంత్రి షేక్ హసీనా రెండు రోజుల పర్యటనకై ఈ సాయంత్రం కొత్త ఢిల్లీ చేరుకుంటారు.
2. మన దేశం 5 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మారేందుకు బొగ్గు గనుల వేలం కూడా తోడ్పడుతుందని కేంద్ర బొగ్గుగనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి అన్నారు.
3. 18వ విడత ముంబయ్ అంతర్జాతీయ చలన చిత్రోత్సవం ఈ సాయంత్రం ముగుస్తోంది.
4. ఆకాశవాణి వార్తలు మన దేశంలో అత్యంత విశ్వసనీయమైన వార్తలుగా గుర్తింపు పొందాయని ఆక్స్ ఫర్డ్ విశ్వవిద్యాలయం రైటర్స్ జర్నలిజం అధ్యయన విద్యా సంస్థ తెలిపింది.

-------

**DAY BANGLADESH PM VISIT ( WITH V/C)**

బంగ్లాదేశ్ ప్రధానమంత్రి షేక్ హసీనా రెండు రోజుల పర్యటనకై ఈ సాయంత్రం కొత్త ఢిల్లీ చేరుకుంటారు. కేంద్రంలో కొత్త ప్రభుత్వం ఏర్పాటయ్యాక మన దేశంలో ద్వైపాక్షిక పర్యటన చోటు చేసుకోవడం ఇదే మొదటిసారి కాగా ప్రధానమంత్రి నరేంద్రమోదీ, కేంద్ర మంత్రిమండలి సభ్యులు ఈ నెల మొదట్లో ప్రమాణస్వీకారం చేసినప్పుడు షేక్ హసీనా తదితర అంతర్జాతీయ నాయకులు కార్యక్రమానికి హాజరయ్యారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఆహ్వానంపై షేక్ హసీనా మన దేశ పర్యటనకు విచ్చేస్తున్నారు. తన మొదటి రోజు పర్యటనలో విదేశాంగశాఖ మంత్రి డాక్టర్ జైశంకర్ తో ఆమె సమావేశం నిర్వహిస్తారు. పొరుగు దేశానికి తొలి ప్రాధాన్యం

అన్న భారతదేశ నైబర్ హుడ్ విధానంలో బంగ్లాదేశ్ ముఖ్యమైన భాగస్వామి కాగా ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలు ఇటీవలి కాలంలో కొత్త శిఖరాలను అధిరోహించారు. వాణిజ్యం, వర్తకం, భద్రత, విద్యుత్, శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానంతో పాటు వివిధ రంగాలలో ఇరు దేశాల మధ్య సహకారం ఉంది. షేక్ హసీనా రేపు ప్రధానమంత్రి నరేంద్రమోదీతో నిర్వహించే ద్వైపాక్షిక సమావేశంలో పలు ఒప్పందాలపై సంతకాలు జరుగుతాయి. ఆమె రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్కర్ ను కూడా కలుసుకుంటారు.

**NSD**

**THAKUR-SANKALP HUB**

కొత్తఢిల్లీలో ఈరోజు వంద రోజుల మహిళా సాధికారత అవగాహనా ప్రచారాన్ని కేంద్ర మహిళా శిశు అభివృద్ధి శాఖ మంత్రి సావిత్రీ ఠాకూర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమం సందర్భంగా ఠాకూర్ మీడియాతో మాట్లాడుతూ మహిళల అభివృద్ధి కోసం ఎన్నో పథకాలు ఉన్నా, మహిళలు సమాచార అవగాహనా లోపం వల్ల ప్రయోజనం పొందలేకపోతున్నారని అన్నారు. ఈ కార్యక్రమాన్ని క్షేత్ర స్థాయిలో విస్తరించడం కోసం మండల స్థాయిలో ఆశా, అంగన్వాడీ కార్యకర్తలకు శిక్షణ ఇవ్వడం కోసం ప్రత్యేకంగా రూపొందించామని అన్నారు. ఈ వంద రోజులలో ఈ కార్యక్రమం పురోగతిని కూడా సమీక్షిస్తారు. ఈ కార్యక్రమం ద్వారా సేకరించిన సమాచారం వచ్చే ఐదేళ్ళలో మహిళలకు వివిధ పథకాలను ప్రవేశపెట్టడంలో ఉపయోగపడుతుందని సావిత్రీ ఠాకూర్ ఆశాభావం వ్యక్తం చేశారు.

**NSD**

**BHUPENDRA YADAV - YOGA - IFS PROBATIONERS**

కేంద్ర పర్యావరణం, అడవులు, వాతావరణం మార్పు శాఖ మంత్రి ఉపేంద్ర యాదవ్ ఈరోజు డెహ్రాడూన్ లోని ఇందిరా గాంధీ నేషనల్ ఫారెస్ట్ అకాడమీలో ఇండియన్ ఫారెస్ట్ సర్వీస్ ప్రొబేషనరీ, సెంట్రల్ స్టేట్ ఫారెస్ట్ సర్వీస్ అకాడమీ ట్రెయినీలతో కలిసి యోగా కార్యక్రమంలో పాల్గొన్నారు. డెహ్రాడూన్ లోని భారత అటవీ పరిశోధన సంస్థ నిర్వహించిన ఏక్ పేడ్ మాకే

నామ్ ప్రచార కార్యక్రమంలో భాగంగా  ఒక మొక్కను నాటి మంత్రి మాత్రి వన్ ను స్థాపించారు. ఈ ప్రచారంలో భాగంగా ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని ఆయన కోరారు.

**NSD**

**AMIT SHAH-GUJARAT VISIT**

కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా గుజరాత్ పర్యటనలో భాగంగా ఈరోజు అహమ్మదాబాద్ లో నరాన్ పురా గామ్ లో మెరుగుపర్చిన స్మార్ట్ పాఠశాలను జాతికి అంకితం చేశారు. అహమ్మదాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ 30 ప్రాథమిక పాఠశాలలను స్మార్ట్ పాఠశాలలుగా మెరుగుపర్చిన సందర్భంగా  ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. వస్త్రపూర్ సర్కారీ వసహత్ లోని మరొక స్మార్ట్ పాఠశాలను కూడా అమిత్ షా సందర్శించారు.

**NSD**

**MOS-DEFENCE REVIEW**

భారత ప్రాదేశిక జలాల వద్ద భద్రతా చర్యలను రక్షణశాఖ సహాయమంత్రి సంజయ్ సేత్ సమీక్షించారు. రామేశ్వరంలో ఈరోజు యోగా కార్యక్రమంలో పాల్గొన్నాక మంత్రి ప్రాదేశిక జలాల హద్దులను పరిశీలించారు. రామేశ్వరం వద్ద మండపం శిబిరాన్ని సందర్శించి అధికారులతో చర్చించారు. రామేశ్వరంలోని భారత చివరి పోస్టు వద్ద జాతీయ పతాకానికి గౌరవ వందనం సమర్పించారు.

**NSD**

**HAJ PILGRIMAGE- HEALTH MINISTRY**

హజ్ యాత్రకు వెళ్ళేవారి ఆరోగ్య సేవలకు సంబంధించి కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ ఈరోజు ఒక పత్రం విడుదల చేసింది.  సౌదీ అరేబియాలో భారత హజ్ యాత్రికుల వైద్య రక్షణ ఏర్పాట్లు పేరుతో విడుదల చేసిన ఈ పత్రంలో భారత హజ్ యాత్రికులకు సమగ్ర ఆరోగ్య రక్షణ ప్రణాళిక ఉంది. కేంద్ర ఆరోగ్యశాఖ కార్యదర్శి అపూర్వ చంద్ర ఈ పత్రాన్ని విడుదల చేశారు. 40వేల

మంది వృద్ధులతో పాటు ఒక లక్షా 75 వేలకు పైగా ఈ ఏడాది హజ్ యాత్ర చేపట్టారని చెప్పారు. హజ్ యాత్రికులను వైద్య బృందాలు సందర్శించాయని చెప్పారు.

**NSD**

**COAL BLOCK AUCTION:**

కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి పదో విడత బొగ్గు గనుల వాణిజ్య తవ్వకాల వేలాన్ని ఈరోజు ప్రారంభించారు. దేశీయ బొగ్గు ఉత్పాదకత పెంచి, దేశ అత్మనిర్భరత సాధన లక్ష్యంతో చేపట్టిన ఈ వేలంలో 61 గనులను బ్లాకుగా విభజించారు. ఢిల్లీ వెలుపల ఈ వేలం ప్రారంభించడం ఇదే మొదటిసారి. మన దేశం 5 ట్రిలియన్ డాలర్ల అర్ధ వ్యవస్థగా మారేందుకు బొగ్గు గనుల వేలం కూడా తోడ్పడుతుందనీ కిషన్ రెడ్డి ఈ సందర్భంగా **అన్నారు.** సైనీ బొగ్గు గనుల్లో సింగరేణి సంస్థ త్రవ్వకం చేపట్టే అంశంపై ఒడిషా ప్రభుత్వంతో చర్చిస్తామని ఆయన రాష్ట్ర ప్రభుత్వానికి హామీ ఇచ్చారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రస్తావించిన అంశాలకు ప్రతిస్పందిస్తూ మంత్రి, రాష్ట్రాలకే ఈ వేలం వల్ల ప్రయోజనం ఉంటుందని, సింగరేణి లక్షిత తవ్వకాలలో 15 శాతం సైనీ గనుల ద్వారా పూర్తి అవుతుందని అన్నారు. సింగరేణి ప్రయోజనాలు కాపాడేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని కూడా కిషన్ రెడ్డి చెప్పారు.

- ఎన్ ఎస్ డి

**AP-ASSEMBLY**

ఆంధ్రప్రదేశ్ లోని అమరావతిలో శాసనసభ హాలులో కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేలు ప్రమాణస్వీకారం చేశారు. తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే జి.బుచ్చయ్య చౌదరి ప్రొటెం స్పీకర్ గా ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ వరుసగా ప్రమాణస్వీకారం చేశారు. మాజీముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి, వైఎస్సార్ సీపీ పార్టీ ఎమ్మెల్యేలచేత కూడా స్పీకర్ ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం ప్రోటెం స్పీకర్ కు చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ లు, వైఎస్

జగన్మోహన్ రెడ్డి శుభాకాంక్షలు చెప్పారు. ఈ సమావేశంలో కొత్త స్పీకర్ ను, డిప్యూటీ స్పీకర్ ను ఎన్నుకుంటారు.

- **NSD**

Yoga Hyderabad:

ఈరోజు పదవ అంతర్జాతీయ యోగా దినోత్సవం జరుపుకున్నారు. ప్రతి సంవత్సరం జూన్ 21న ఈ దినోత్సవం జరుగుతుంది. దేశ విదేశాలలో ఆరోగ్య రక్షణపై దృష్టి సారిస్తూ ప్రతి రోజూ యోగాభ్యాసాలు, ధ్యానం పాటించడం అలవర్చుకోవడం పట్ల అవగాహన కల్పించడం ఈ దినోత్సవం లక్ష్యంగా ఉంది. కాగా ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ప్రభుత్వాలు అధికారిక కార్యక్రమాలు నిర్వహించాయి. తెలంగాణ వ్యాప్తంగా ఈరోజు జరిగిన కార్యక్రమాలలో వేలాది మంది ఉత్సాహవంతులు పాల్గొన్నారు. పలు యోగ కార్యక్రమాలలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. కన్హ శాంతి వనంలో ఈరోజు ఉదయం జరిగిన యోగా దినోత్సవ వేడుకలలో రాష్ట్ర గవర్నర్ సి పి రాధాకృష్ణన్ పాల్గొన్నారు. కేంద్ర బొగ్గు శాఖ మంత్రి జి కిషన్ రెడ్డి, సహాయ మంత్రి సతీష్ చంద్ర దుబే హైదరాబాద్ నిజాం కాలేజ్ గ్రౌండ్స్ లో వివిధ రాష్ట్ర సంఘాలు, యోగ సంస్థల జాయింట్ యాక్షన్ కమిటీ లు నిర్వహించిన పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

- ఎస్ ఎస్ డి

**EVE AKASHVANI NEWS- NAVNEET SEHGAL (MUST)**

ఆకాశవాణి వార్తలు మన దేశంలో అత్యంత విశ్వసనీయమైన వార్తలుగా ఆకాశవాణి వార్తలు గుర్తింపు పొందాయని ఆక్స్ ఫర్డ్ విశ్వవిద్యాలయం రైటర్స్ జర్నలిజం అధ్యయన విద్యా సంస్థ తెలిపింది. ఈ సంస్థ ఇటీవల నిర్వహించిన సర్వేలో దేశంలోని మీడియా రంగంలో ఆకాశవాణి వార్తలకు మహోన్నత స్థానం ఉందని గుర్తించింది. 2024 వార్షిక డిజిటల్ న్యూస్ రిపోర్ట్ నివేదికలో ఈ విషయం పేర్కొంటూ రైటర్స్ సంస్థ దేశంలో ఇతర మీడియా సంస్థల కంటే

ముందంజలో ఉందని తెలిపింది. కాగా రైటర్స్ సంస్థ గుర్తింపు ఆకాశవాణి వార్తల అచంచల నిబద్ధతకు ఒక ఉదాహరణ అని ప్రసారభారతి ఛైర్మన్ నవనీత్ కుమార్ సెహగల్ అన్నారు.

**NSD**

**MIFF-CLOSING CEREMONY**

18వ విడత ముంబయ్ అంతర్జాతీయ చలన చిత్రోత్సవం ఈరోజు ముగుస్తోంది. ఉత్తమ డాక్యుమెంటరీ చిత్రానికి బంగారు శంఖం అవార్డును, 10 లక్షల రూపాయల నగదు బహుమతిని అందచేయనున్నారు. ముంబై లోని జాతీయ పెర్ ఫార్మింగ్ ఆర్ట్స్ కేంద్రంలో ఈ సాయంత్రం ఈ కార్యక్రమం జరుగుతుంది. ఈ బంగారు శంఖం అవార్డును అందుకోవడానికి మన దేశానికి చెందిన 3 సినిమాలతో పాటు 14 సినిమాలు పోటీ పడుతున్నాయి. కాగా ఉత్తమ అంతర్జాతీయ లఘు కాల్పనిక కథా చిత్రానికి, అలాగే యానిమేషన్ చిత్రానికి కూడా రజత శంఖంతో పాటు 5 లక్షల రూపాయల చొప్పున బహుమానం అందజేస్తారు.

**NSD**

**TN-STALIN**

తమిళనాడులోని కళ్ళాకురిచ్చి సంఘటనకు బాధ్యులైనవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి ఎం.కె. స్టాలిన్ అన్నారు. రెండు రోజుల్లో ఏకసభ్య కమీషన్ అందించే నివేదికపై ప్రభుత్వం చర్య తీసుకుంటుందని ఆయనీరోజు అసెంబ్లీలో ప్రకటించారు. తల్లి కానీ, తండ్రి కానీ కోల్పోయిన పిల్లలకు ప్రభుత్వం వారి విద్యా ఖర్చులు భరిస్తుందని, 5 లక్షల రూపాయలు డిపాజిట్ చేసి 18 ఏళ్ళు ముగిశాక వారికి వడ్డీతో సహా ఆ నగదు అందజేస్తుందని చెప్పారు. ఒక సంరక్షుడి రక్షణలో ఉంటే నెలకు 5 వేల రూపాయలు చెల్లిస్తామని, తల్లిని కానీ, తండ్రిని కానీ కోల్పోతే పిల్లలకు 3 లక్షల రూపాయలు ఫిక్స్ డ్ డిపాజిట్ చేసి , 18 ఏళ్ళు నిండాక వడ్డీతో సహా చెల్లిస్తామని కూడా ముఖ్యమంత్రి స్టాలిన్ చెప్పారు.

**NSD**

**EVE AKASHVANI NEWS- NAVNEET SEHGAL (MUST)**

Akashvani News has been recognized as one of the most trusted news brands in India. A recent survey conducted by the Reuters Institute for the Study of Journalism, Oxford University has confirmed Akashvani News' preeminent position in the nation's media landscape. Released as part of the Digital News Report 2024, this annual publication revealed that Akashvani News received a trust score significantly higher than that of other prominent media houses in the country. Reacting to this remarkable feat Prasar Bharati Chairman Navneet Kumar Sehgal called it a validation of unwavering commitment Akashvani News to broadcasting the truth under all circumstances.

**S/B NAVNEET KUMAR SEHGAL (BYTE IN GNR MAIL)**

**Mr Sehgal also particpated in the Yoga Day celebrations in Akashvani premises. On the occassion, officals and staff members of Akashvani practiced Yoga and meditation. Akashvani DG Maushumi Chakravarty was also present on the occassion.**

**HAJ PILGRIMAGE- HEALTH MINISTRY**

Union Health Ministry today released a document about health services for Haj pilgrims. Health Seceratry Apurva Chandra, while releasing the document titled Medical Care Arrangements for Haj Pilgrimage said the document entails comprehensive healthcare planning for Indian Haj pilgrims in Saudi Arabia. He informed over one lakh 75 thousand pilgrims including 40 thousand eledrly undertook the Haj pilgrimage this year and over two lakh OPDs were carried out. Medical teams also visited the pilgrims.

The Union Health Ministry's medical care arrangements include revising the medical screening and fitness certificate for Haj applicants in India. They also provide health cards to selected Haj pilgrims for their journey and stay in Saudi Arabia, vaccines to states for vaccination camps, Health Desks at embarking points, healthcare personnel with Ministry of Minority Affairs' (MoMA) support, and medical infrastructure at various sites in Saudi Arabia chosen by MoMA.

A live portal in this regard has also been developed by NIC that provides real-time data and analysis on pilgrims seeking medical care and the services being

provided. Consular General of India in Jeddah, Shahid Alam who joined the event virtually, highlighted that the publication of the document is vital for institutionalizing the healthcare arrangement system for Indian pilgrims. He aalso appreciated the efforts of the Indian medical personnel.

**TN-STALIN**

Tamil Nadu Chief Minister M.K.Stalin today assured that the Government will take strong action against those found guilty in Kallakurichi incident. In a statement in the Assembly today, he said that the Government will act on the report by the One man Commission in two days. The Chief Minister said that the Government would take care of the education of the children who lost either one or both the parents. He said that in addition to the ex gratia of 10 lakh rupees, the Government would pay for their education and also deposit 5 lakh rupees which will be given with interest when they attain 18 years of age. An amount of 5000/- ruppes will be paid every month as they will be under the care of their guardian. He also said that a child who has lost one of the parents will be paid 3 lakh rupees as fixed amount and it would be returned with interest at 18 years of age. He also said that they would be admitted in hostels of their choice. The Chief Minister also listed the various steps taken against the officials at Kallakurichi after the hooch tragedy. Mr. Stalin said that medical assistance to the affected were rendered immediately by sending 57 doctors from five districts to assist the already existing 161 doctors at Kallakurichi Government Hospital to tackle the challenge immediately. The Chief Minister said that 200 litres of methanol was seized from the main culprit Govindaraj. He said that the investigations revealed that methanol was brought from Puducherry.

**MIFF-CLOSING CEREMONY**

As the 18th Edition of Mumbai International Film Festival 'MIFF' is set to drop the curtain today, anticipation about the coveted Golden Conch award for Best Documentary Film is on a rise among the cinephiles in the city. The award of 10 lakh rupees will be conferred at National Centre for Performing Arts in the closing ceremony this evening. Fourteen films including three Indian entries are in the race of Golden

Conch this year. Along with this, the Best International Short Fiction Film and Animation Film will be honored with a Silver Conch award and a cash prize of 5 lakh rupees each. Apart from this, a Special Jury Award- Pramod Pati for Most Innovative/Experimental Film will be given today, along with three technical awards including Best Cinematography, Best Editing and Best Sound Design in both National and International Competition sections.

**MOS-DEFENCE REVIEW**

Union Minister of State for Defence Sanjay Seth today reviewed the security measures at the Indian water borders. After the yoga programme at Arichalmunai, Rameswaram today, the Minister travelled by a hovercraft to the Indian borders. He also visited the Mandapam Camp at Rameswaram and held a discussion with the authorities. He also paid respects to the National flag at the last Indian post at Rameswaram.

**BHUPENDRA YADAV-YOGA -IFS PROBATIONERS**

Union Minister for Environment, Forest, and Climate Change Bhupendra Yadav today participated in yoga sessions with probationers of the Indian Forest Service and trainees of the Central State Forest Service Academy at the Indira Gandhi National Forest Academy, Dehradun. On the occasion, the Union Minister established Matri Van by planting a sapling under the 'Ek Ped Maa Ke Naam' campaign organized at the Forest Research Institute, Dehradun. He urged everyone to join the campaign by planting one sapling each. Mr. Yadav also interacted with probationers of the Indian Forest Service and trainees of the Central State Forest Service Academy at the Indira Gandhi National Forest Academy. He emphasized the crucial role played by forest officers in safeguarding wildlife, biodiversity, and the communities residing in and around forest areas.

**AKASHVANI NEWS- NAVNEET SEHGAL (MUST)**

Akashvani News has been recognized as one of the most trusted news brands in India. A recent survey conducted by the Reuters Institute for the Study of Journalism, Oxford

University has confirmed Akashvani News' preeminent position in the nation's media landscape. Released as part of the Digital News Report 2024, this annual publication revealed that Akashvani News received a trust score significantly higher than that of other prominent media houses in the country. Reacting to this remarkable feat Prasar Bharati Chairman Navneet Kumar Sehgal called it a validation of unwavering commitment Akashvani News to broadcasting the truth under all circumstances.

**DAY BANGLADESH PM VISIT ( WITH V/C)**

Bangladesh Prime Minister Sheikh Hasina will arrive in New Delhi this evening on a two-day visit to India. This will be the first incoming bilateral State visit after the formation of the new government in India. Sheikh Hasina was among the international leaders who attended the swearing-in ceremony of Prime Minister Narendra Modi and the Union Council of Ministers earlier this month. Her visit is on the invitation of Prime Minister Modi. On the first day of her visit today, she will hold a meeting with External Affairs Minister Dr S. Jaishankar. A report

**V/C**

***Bangladesh is a key component of India's neighbourhood first policy and the bilateral relations between the two nations have touched new heights in recent years. The two countries have cooperation in the areas including trade, commerce, security, energy, science and technology and defence. This visit is expected to further strengthen the ties between the two nations. Tomorrow, the Bangladesh Prime Minister will hold a bilateral meeting with Prime Minister Narendra Modi and agreements between the two countries will be exchanged in different fields. She will also call on President Droupadi Murmu and Vice President Jagdeep Dhankhar. A Ceremonial Reception will also be accorded to Sheikh Hasina at Rashtrapati Bhawan tomorrow morning. With Diwaker, Durgesh Bhadauria, Akashvani News, Delhi.***

***<><>***

***DIWAKER/1257***

**AMIT SHAH-GUJARAT VISIT**

Union Home Minister Amit Shah who is on a visit to Gujarat will dedicate a newly converted Smart school at Naranpura gam in Ahmedabad today. This programme is being organised as part of the conversation of 30 primary schools into smart schools by Ahmedabad Municipal Corporation. Mr. Shah will also visit a Smart school at Vastrapur Sarkari Vasahat in Ahmedabad today.

**AP-ASSEMBLY**

Andhra Pradesh Legislative Assembly commenced its inaugural session today, marked by the oath-taking of the newly-elected MLAs in the Assembly Hall at Velagapudi, Amravati. TDP MLA G Butchaiah Chowdary presided as the Pro-tem Speaker. Chief Minister Chandrababu Naidu was the first to take the oath, followed by Deputy Chief Minister Pawan Kalyan. Pro tem Speaker administered oath to former chief minister Y S Jagan Mohan Reddy along with his MLAs. After taking his oath, Naidu, Pawan Kalyan and Y S Jagan greeted the Pro-tem Speaker. During this session, a new Speaker and Deputy Speaker will be elected.

**THAKUR-SANKALP HUB**

Minister of State for Women and Child Development, Savitri Thakur today launched the 100-day special outreach awareness campaign for woman empowerment in New Delhi. Addressing the inauguration session, Mrs Thakur said that despite a number of schemes, women often fail to avail benefits due to a lack of awareness and information. She noted that the outreach programme is specially designed to train block level Asha and Angandwadi workers so they can spread information at the ground level. The Minister added that these 100 days would further be split into segments to periodically review the mission's progress. She hoped that the data and knowledge gained from this campaign will be utilised on how to plan women oriented schemes and campaigns for the next 5 years. Talking to media, Mrs Thakur said that an eight member team will be set-up in every zone that will co-ordinate with the Centre for execution of the awareness campaign.